RNI NO: TELTEL2023/46567

# అక్షర వేదం

తెలుగు దినపత్రిక

ప్రతి అక్షరం ప్రజల పక్షం

AKSHARA VEDAM TELUGU DAILY

**విలేకరులు కావలెను**

తెలంగాణ ప్రాంతం అన్ని జిల్లాల నుండి స్టాప్ రిపోర్టర్లు, జిల్లా ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు అర్జెంటుగా కావలెను అనుభవం ఉన్నా లేకున్నా తీసుకోబడును

చీఫ్ ఎడిటర్ -పందిళ్ల రవీందర్ (9030653934)

ఎడిటర్ -పొన్నం ప్రసాద్ గౌడ్

9666992524

Published at Karimnagar circulated in : Telangana | సంచిక : 364 | సంపుటి : 02 | మంగళవారం 25-11-2025 | పేజీలు -8 | వెల: రూ. 05.00



## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- హాజరైన పలుదేశాల న్యాయమూర్తులు

న్యూఢిల్లీ,- నవంబర్ 24 (అక్షర వేదం

భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లో సోమవారంనాడు జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఆదివారంనాడు పదవీ విరమణ చేసిన సీజేఐ బిఆర్ గవాయ్ స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు స్వీకరించారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగనున్నారు. సీజేఐగా బాధ్యతలు చేపట్టిన తొలి హరియాణా వాసిగా జస్టిస్ సూర్యకాంత్ రికార్డు సృష్టించారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తొలిసారిగా భూటాన్, కెన్యా, మలేసియా, మారిషస్, నేపాల్, శ్రీలంక దేశాల చీఫ్ జస్టిస్‌లు వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరుకావడం విశేషం.

-మిగతా 2 లో

## అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

### చదువుతోనే ఉజ్వల భవిష్యత్



- కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్
- తెలంగాణ నోయిడాగా కొడంగల్ అభివృద్ధి
- అభివృద్ధికి ప్రజలంతా అండగా నిలవాలి
- గతంలో ఎవరు సీఎం ఉన్నా కొడంగల్‌ను పట్టించుకోలే
- అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్ కు శ్రీకారం
- సొంత నియోజకవర్గం పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి

కొడంగల్, - నవంబర్ 24 (అక్షర వేదం

మన పిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, అత్యున్నత స్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ నోయిడాగా కొడంగల్ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దుతాం అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి ఉన్నా ఇటువైపు చూడలేదని, అందుకే మీరిచ్చిన ఈ అవకాశంతో కొడంగల్‌ను తీర్చిదిద్దబోతున్నానని అన్నారు. అభివృద్ధితో వెళతున్న తనకు మీ ఆశర్వాదంతో మద్దతు పలకాలన్నారు. రాబోయే కొన్ని నెలల్లో కొడంగల్ రైల్వే పనులు ప్రారంభమవుతాయి. నియోజకవర్గంలో సిమెంట్ పరిశ్రమ

-మిగతా 2 లో





## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు



- ఫామ్‌హౌజ్‌లు కట్టుకుని పార్టీకి చెడ్డపేరు
- మాజీమంత్రిపై జాగృతి అధ్యక్షురాలు కవిత ఫైర్

హైదరాబాద్,- నవంబర్ 24 (అక్షర వేదం

బిఆర్ఎస్ నేత, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి చేసిన అవినీతికి వనపర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బపడిందని వ్యాఖ్యలు చేశారు. ఆయన మూడు నాలుగు ఫామ్‌హౌస్‌లు కట్టుకున్నారని.. చెప్ప లేనంత అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఎమ్మార్వో ఆఫీస్‌ను కాల్చేస్తే కూడా ప్రజలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నారని.. ఎదురు తిరిగిన 32

-మిగతా 2 లో

## ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

- రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీ
- కీలక సమాచారం రాబట్టిన పోలీసులు




2 లో



## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

- రామాలయంపై పతాకాన్ని ఆవిష్కరించనున్న మోడీ
- దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానం

అయోధ్య, -

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలో పర్యటించనున్నారు. ఇక్కడి రామ జన్మభూమి మందిర్‌ను దర్శించనున్నారు. రామాలయ నిర్మాణం పూర్తయినందుకు సంకేతంగా శ్రీరామజన్మ భూమి మందిర శిఖరంపై పతాకాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఈ ఘట్టం దేశ సామాజిక-సాంస్కృతిక-ఆధ్యాత్మిక ప్రయాణంలో మరో మైలురాయిగా పేర్కొంటున్నారు. ఇదేరోజు మార్గశిర మాసంలోని శుక్లపక్షంలో వచ్చే పంచమి కావడం, ఇదే అభిజిత్ ముహూర్తంలో సీతారాముల వివాహ పంచమి కూడా కావడం విశేషం. సిక్కుల తొమ్మదవ గురువు గురుతేజ్ బహదూర్ ఆత్మబలిదాన దినోత్సం కూడా ఇదే రోజు వస్తోంది. 17వ శతాబ్దంలో అయోధ్యలో గురుతేజ్ బహదూర్ 48 గంటల సేపు ధ్యాన్యం చేశారు. ప్రధానమంత్రి మంగళవారం ఉదయం 10 గంటలకు వశిష్ట, విశ్వామిత్ర, అగస్త్య, వాల్మీకి, దేవి అహల్య, నిషదరాజు గుహుడు, శబరి మాత మందిరాలతో కూడిన సప్తమందిర్‌ను దర్శిస్తారు.

-మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం



**కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తాం**

- 42శాతం ఇవ్వకుండా దేశమంతా రాహుల్ ప్రచారం
- రాహుల్ బీసీ వ్యతిరేకతను ఢిల్లీలోనే ఎండగడతాం
- వచ్చే పార్లమెంటులో దీనిపై రాహుల్ చర్చించాలి
- బీఆర్ఎస్ నేతల సమావేశంలో కేటీఆర్ వెల్లడి

హైదరాబాద్,- నవంబర్ 24 (అక్షర వేదం

బీసీ రిజర్వేషన్ల అంశంతో పాటు బీసీలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ద్రోహంపై ఆ పార్టీ తీరును ఎండగడతామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలన్నింటినీ తుంగలో తొక్కి, అడుగడుగునా బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. తెలంగాణ బీసీలకు కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన అన్యాయాన్ని ఢిల్లీలో ఎండగడతామని కేటీఆర్

-మిగతా 2 లో



## కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

- అన్ని వివరాలతో అమలుకు సన్నద్ధం
- జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ
- ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అమలు
- అదికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు

అమరావతి,- నవంబర్ 24 (అక్షర వేదం

రాష్ట్రంలో ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగించాలని సీఎం సూచించారు. సుపరిపాలనలో భాగంగా ఈ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించటంతో పాటు సులభంగా పౌర సేవలు అందించా లన్నదే ప్రభుత్వ లక్ష్యం.

-మిగతా 2 లో



## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

- ఆయుధాలు వీడుతామని ప్రకటన
- కూంబింగ్ చర్యలు ఆపాలని షరతలు

న్యూఢిల్లీ, -

వరుస ఎనకౌంటర్లు, లొంగుబాట్లు, ఆపరేషన్ కగార్‌ల నేపథ్యంలో మావోయిస్టులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. నిజానికి 90శాతం దెబ్బతినట్లుగానే భావించాలి. ఈ క్రమంలో ఆయుధాలను వీడటంపై మావోయిస్టులు కీలక ప్రకటన చేశారు. ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లో భద్రతా బలగాలు కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే ఆయుధాలను వదిలే తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈ మేరకు ఆ మూడు రాష్ట్రాల సీఎంలకు విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి అనంత్ పేరిట బహిరంగ లేఖ విడుదలైంది. దేశం, ప్రపంచంలో మారుతున్న పరిస్థితులను అంచనా వేస్తూ ఆయుధాలు త్యజించడం ద్వారా సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని మా పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో సభ్యుడు కామ్రేడ్ సోను దాదా ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని మేం సమర్థిస్తున్నాం. కేంద్ర కమిటీ సభ్యులు సతీశ్ దాదా, చంద్రన్న ఇటీవల ఈ నిర్ణయాన్ని సమర్థించారు. ఎంఎంసీ స్పెషల్ జోనల్ కమిటీ సైతం తుపాకులను వదిలేయాలని

-మిగతా 2 లో

## త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

- రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్
- కొడంగల్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి



2 లో

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి


- ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం
- సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి
- స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు



2 లో

## గ్యాస్ ఛాంబర్‌లా ఢిల్లీ..

- సగం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హోమ్..!



2 లో

## ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ ప్రమాణం

మొదటి తరువాయి

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హరియాణాలోని హిసార్‌లో ఓ మధ్యతరగతి కుటుంబంలో జన్మించారు. 1984లో రోహ్‌తక్‌లోని మహర్షి దయానంద్ యూనివర్శిటీ నుంచి న్యాయశాస్త్ర పట్టా పొందారు. 2004 జనవరి 9న పంజాబ్, హర్యానా హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా నియమితులయ్యారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. వివిధ ధర్మాసనాల్లో పలు కీలక తీర్పుల్లో ఆయన భాగమయ్యారు. 370వ అధికరణను రద్దు చేస్తూ చారిత్రక తీర్పు ఇచ్చిన ధర్మసనంలో ఉన్నారు. బిహార్ ఎన్నికల జాబితా రివిజన్, పెగాసస్ స్పైవేర్ తీర్పులు కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, మాజీ సీజేఐ జస్టిస్ గవాయ్, కేంద్రమంత్రులు, ఇతరులు పాల్గొన్నారు.

## నిరంజన్ రెడ్డి అవినీతితోనే ఓడారు

మొదటి తరువాయి

మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి జైలుకు పంపారంటూ మాజీ మంత్రిపై ఫైర్ అయ్యారు. ఇలాంటి అవినీతిపరుడిని చిత్తుగా ఓడించడం సరైన నిర్ణయమన్నారు. వనపర్తి నియోజకవర్గంలో నిరంజన్ రెడ్డి రాచరిక పాలనను తలపించారని విమర్శించారు. ఒక్క ఎకరాకు కూడా నీళ్లు ఇవ్వని నిరంజన్ రెడ్డి తనకు తాను నీళ్ల నిరంజనుడుగా పేరు మార్చుకున్నారంటూ ఎద్దేవా చేశారు. 'నా గురించి ఇంకొక్కసారి ఎక్కడైనా మాట్లాడితే నీ తాట తీస్తా ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకో' అంటూ నిరంజన్ రెడ్డికి కవిత ఘాటుగా వార్నింగ్ ఇచ్చారు.

## ముగిసిన ఐ బొమ్మ రవి కస్టడీ

**రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీ**
**కీలక సమాచారం రాబట్టిన పోలీసులు**

**హైదరాబాద్**




ఐబొమ్మ రవి పోలీస్ కస్టడీ ముగిసింది. 5 రోజుల కస్టడీలో సైబర్ క్రైమ్ పోలీసులు కీలక సమాచారం రాబట్టారు. రవి వెబ్ సైట్, డొమైన్ నెట్ వర్క్, ఐపీ మాస్క్‌లతో పాటు అన్నింటిపై పోలీసులు ఆరా తీశారు. 20 కోట్ల రూపాయల లావాదేవీలపై బ్యాంకు అధికారుల సహకారంతో బదిలీ వివరాలు తెప్పించుకుని మరీ పోలీసులు రవిని ప్రశ్నించారు. రవి స్నేహితులు, చెలెలు చంద్రిక వ్యవహారంపై వివరాలు సేకరించారు. రవి, అతడి స్నేహితుడు కలిసి టెక్నికల్ ఆపరేషన్స్, డేటా హైడింగ్, సర్వర్ యాక్సెస్, వీపీఎన్, ఐపీ మాస్కింగ్ వంటి అంశాల్లో పాల్గొన్నట్లు గుర్తించారు. రవికి, రవి స్నేహితుడు నిఖిల్‌కి మధ్య భారీగా డబ్బుల బదిలీలు జరిగినట్లు తేలింది. క్రింటో ద్వారా అమౌంట్ బదిలీ చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. 1లీశిబి యాప్ మాత్రమే కాకుండా ఇతర యాప్‌ల ద్వారా కూడా డబ్బులు సంపాదించినట్లు తేలింది. పోలీసుల ప్రశ్నలకు 'నేను ఒక్కడినే అన్ని చేశాను. నా వెనుక ఎవరూ లేరు'అని రవి చెప్పినట్లు సమాచారం. రవి కస్టడీకి సంబంధించి మంగళవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ సమావేశం నిర్వహించనున్నారు. ఐబొమ్మ రవిపై సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో 5 కేసులు నమోదు అయ్యాయి. మిగతా కేసుల్లో సైబర్ క్రైమ్ పోలీసులు పిట్ వారెంట్ దాఖలు చేశారు. పలువురు నిర్మాతలు ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ జరపనున్నారు. పిట్ వారెంట్ ద్వారా మరోసారి విచారణకు సిద్ధమవుతున్నారు.

## నేడు అయోధ్యలో ప్రధాని మోడీ పర్యటన

మొదటి తరువాయి

11 గంటలకు శేషావతార్ మందిర్, మాతా అన్నపూర్ణ మందిరాలను దర్శించుకుంటారు. రామ దర్బార్ గర్భగృహం, రామలీలా గర్భగృహంలో పూజల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీ రామజన్మ భూమి మందిర్ శిఖరంపై కాషాయం రంగు పతాకాన్ని ప్రధాని ఆవిష్కరిస్తారు. ఈ సందర్భంగా రామరాజ్యం ఆదర్శాలు, జాతీయ సమైక్యత, భారతదేశ సమున్నత వారసత్వంపై ప్రధాని ప్రసంగిస్తారు. రామమందిరానికి సహాయం చేసిన దాతలను ఈ వేడుకలకు అధికారికంగా ఆహ్వానించనున్నట్టు ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించింది. దేశం నలుమూలల నుంచి సుమారు 8000 మంది ఆహ్వానితులు ఈ ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొంటారని అంచనా వేస్తున్నారు


## కేంద్రం దెబ్బతో దిగివచ్చిన మావోలు

మొదటి తరువాయి

భావిస్తోంది. అయితే మూడు రాష్ట్రాల ప్రభుత్వాలు మాకు ఫిబ్రవరి 15 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థిస్తున్నాం. ప్రజాస్వామ్య కేంద్రీకరణ సూత్రాలకు మా పార్టీ కట్టుబడి ఉన్నందున ఈ నిర్ణయాన్ని సమష్టిగా చేరుకునేందుకు మాకు కొంత సమయం పడుతుంది. మా సహచరులను సంప్రదించి పద్ధతి ప్రకారం వారికి ఈ సందేశాలు తెలియజేసేందుకు సమయం కావాలి. ఇంత సమయం అడిగేందుకు ఇతర ఉద్దేశాలేమీ లేవు. త్వరగా కమ్యూనికేట్ చేసేందుకు మాకు వేరే సులభ మార్గాలు లేనందున ఈ వ్యవధిని కోరుతున్నాం. భద్రతా బలగాలు తమ కార్యకలాపాలు నిలిపివేయాలి. పీఎల్‌జీఏ వారోత్సవాన్ని నిర్వహించబోం. మా అన్ని కార్యకలాపాలను నిలిపివేస్తామని హామీ ఇస్తున్నాంఅని లేఖలో పేర్కొన్నారు. ఈ మేరకు ఆయుధ విరమణపై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన చేసింది. ఆయుధాలు వీడేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేసింది. కూంబింగ్ ఆపరేషన్ నిలిపివేస్తే అప్పటి నుంచి ఆయుధాలను వదిలేస్తామని ప్రకటించింది. ఇప్పటికే బస్వరాజు ఎన్‌కౌంటర్ తర్వాత పార్టీ పునర్‌నిర్మాణం, వ్యూహాత్మక మార్పులు అవసరమని గుర్తించి ఆయుధ విరమణపై ప్రకటన చేస్తామని లేఖలో పేర్కొంది. సీసీఎంలో తీసుకున్న నిర్ణయం మేరకు జోనల్ కమిటీలకు సమాచారం ఇచ్చినట్టు మావోయిస్టు పార్టీ లేఖలో వెల్లడించింది.

## బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మృతి

**ధర్మేంద్ర మృతికి పలువురు సంతాపం**
**సంతాపం తెలిపిన రాష్ట్రపతి, ప్రధానమంత్రి**
**స్మశానవాటికలో నివాళి అర్పించిన సినీ దిగ్గజాలు**



**ముంబై,**

సోమవారం ధర్మేంద్ర ఆరోగ్యం విషమించడంతో ఆయన కన్నుమూశారు.. సినీ ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సోషల్ మీడియా వేదికగా గుర్తుచేసుకున్నారు. ధర్మేంద్ర పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు అంబులెన్స్‌లో స్థానిక విల్లే పార్లే శ్మశాన వాటికకు తరలించారు. ధర్మేంద్ర కన్నుమూశారన్న సమాచారం తెలుసుకున్న సినీ, రాజకీయ ప్రముఖులు ఆయన భౌతిక కాయాన్ని కడసారి చూసేందుకు శ్మశాన వాటికకే తరలివచ్చి, నివాళులర్పించారు. ధర్మేంద్ర మృతిపట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ సంతాపం వ్యక్తం చేశారు. 'భారతీయ సినిమాలో ఒక శకం ముగిసింది. తన నటనతో అనేక పాత్రలకు వన్నె తెచ్చారు. ఇది ఎంతో విచారకరమైన సమయం. ధర్మేంద్ర కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చిత్ర పరిశ్రమకు తీరని లోటు ' అని రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు

# అన్ని రంగాల్లో పిల్లలు రాణించాలి

మొదటి తరువాయి

ఏర్పాటు చేయబోతున్నాం అని అన్నారు. కొడంగల్‌లో ఏ విద్యార్థి ఆకలితో ఉండకూడదన్న లక్ష్యంతో ఏర్పాట్లు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 28 వేల మందికి ఉదయం అల్పాహారం అందిస్తున్నామన్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో 5 వేల మంది విద్యార్థులు పెరిగారని చెప్పారు. సొంత నియోజకవర్గం కొడంగల్ పర్యటనకు వెళ్లిన రేవంత్ రెడ్డి.. అక్కడి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌ను పరిశీలించారు. మిడ్‌డే మీల్స్ కిచెన్ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. జీవితాల్లో మార్పు రావాలంటే పిల్లల్ని చదివించాలన్నారు. కొడంగల్‌లో రూ.5వేల కోట్లతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో తొలి సైనిక్ స్కూల్‌ను ఇక్కడే ఏర్పాటు చేయబోతున్నాం. 16 నెలల్లోగా కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తాం అని ప్రకటించారు. మహిళలు ఆత్మగౌరవంతో బతికేందుకు కృషి చేస్తున్నాం. రాష్ట్రంలోని ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నాం. వెయ్యి ఆర్టీసీ బస్సులకు వారిని యజమానులుగా చేశాం. సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులకు కూడా యజమానులను చేశాం అని వెల్లడించారు. అదానీ, అంబానీలతో పోటీపడేలా వారిని ప్రోత్సహిస్తున్నాం. మహిళా సంఘాల ఉత్పత్తులు అమెజాన్‌లో అమ్ముకునేలా ఏర్పాట్లు చేస్తున్నాం అని అన్నారు. మూడు నెలల్లో కొడంగల్‌లోని ప్రతి గ్రామానికి కృష్ణా నీళ్లు అందిస్తాం. లగచర్ల పారిశ్రామికవాడకు అంతర్జాతీయస్థాయి గుర్తింపు తీసుకొస్తాం. త్వరలో సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయి. 3, 4 రోజుల్లో సర్పంచ్ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. అభివృద్ధికి మద్దతుగా ఉండేవారిని సర్పంచ్‌లుగా ఎన్నుకోవాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజలకు కోట్ల రూపాయలు ఇవ్వలేనని.. పిల్లలకు అంతకంటే విలువైన చదువు చెప్పించగలనని అన్నారు. చదువు జీవితాలను ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని అన్నారు. అందులో భాగంగా కొండంగల్ లో 5 వేల కోట్ల రూపాయలతో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మించుకున్నామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సిఎం పలు అభివృద్ధి కార్యక్రామలు చేపట్టడంతో కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధి పనులకు కొత్త ఊపు వచ్చింది. మొత్తం రూ.103 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని, పట్టణాభివృద్ధి నుంచి విద్య, సంక్షేమం వరకు అనేక రంగాల్లో ఈ పనులు ప్రారంభమవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా, నియోజకవర్గంలో మొత్తం 28 అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి రూ.5.83 కోట్లు, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో 23 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.5.01 కోట్లు కేటాయించారు. గ్రామీణ పరిపాలనను బలోపేతం చేసేందుకు 10 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణానికి రూ.3 కోట్లు వెచ్చించనున్నారు. బంజారా భవన్‌లో అదనపు సౌకర్యాల కోసం కాంపౌండ్ వాల్, డైనింగ్ హాల్, నీటి సరఫరా, విద్యుదీకరణకు కలిపి రూ.3.65 కోట్లు మంజూరు చేశారు. కొడంగల్ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ, ప్రొహిబిషన్ / ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణానికి రూ.1 కోటి, అగ్నిమాపక కేంద్రానికి రూ.1.30 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.1.40 కోట్లు కేటాయించారు. అలాగే కమ్యూనిటీ హాళ్లు, కిచెన్ షెడ్లు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి రూ.4.91 కోట్లు, సీసీ రోడ్లు , భూగర్భ డ్రైనేజ్ (జఉఅ) వ్యవస్థ అభివృద్ధికి రూ.4.45 కోట్లు ఖర్చు చేయనున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ద్రోహం

మొదటి తరువాయి

తెలిపారు. తెలంగాణ భవన్‌లో బీసీ ప్రజా ప్రతినిధులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ సీనియర్ నేతలతో జరిగిన సమావేశంలో కేటీఆర్‌తో కలిసి హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఎలాంటి రిజర్వేషన్ల పెంపు జరగకముందే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు తెలంగాణలో ఇచ్చినట్లు దేశవ్యాప్తంగా చెప్పుకుంటూ తిరుగుతున్న రాహుల్ గాంధీ చేస్తున్న మోసాన్ని దేశ ప్రజల ముందు ఉంచుతామన్నారు. రాహుల్ గాంధీకి చిత్తశుద్ధి ఉంటే లోక్‌సభలో అపోజిషన్ లీడర్‌గా ఉన్న ఆయన వెంటనే ఈ అంశం పైన పార్లమెంటులో చర్చకు వచ్చేలా చూడాలన్నారు. ఒకవేళ కేంద్రంలోని బీజేపీ సహకరించకుంటే రాహుల్ గాంధీ ఎందుకు ఈ అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తరని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి నిజంగానే బీసీలపై, 42 శాతం రిజర్వేషన్ల అంశం పైన చిత్తశుద్ధి ఉంటే ప్రైవేట్ మెంబర్ బిల్లు సైతం ప్రవేశపెట్టవచ్చు కదా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ అంశంపై రానున్న పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ నుంచి ఎన్నికై ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు లోక్‌సభలో గళం లేవనెత్తాలన్నారు. బీజేపీ పదేపదే బీసీల మాట చెబుతుంది కానీ వారికి రిజర్వేషన్ల నుంచి మొదలుకొని నిధుల అమలు దాకా, ఓబీసీ సంక్షేమ శాఖ వరకు అన్ని అంశాల్లో ద్రోహం చేస్తున్నదని, బీజేపీ చేస్తున్న మోసాన్ని సైతం ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల చుట్టే మొత్తం అంశాన్ని తిప్పుతూ, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఎంతగానో ప్రయోజనం చేకూర్చే విద్య, ఉపాధి, ప్రభుత్వ కాంట్రాక్టులలో 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశాన్ని పక్కన పెట్టిందని కేటీఆర్ అన్నారు. దీంతోపాటు బీసీలకు బడ్జెట్‌లో సంవత్సరానికి ?20,000 కోట్ల రూపాయలు కేటాయిస్తామని చెప్పి దాని ఊసే ఎత్తడం లేదని కేటీఆర్ మండిపడ్డారు. వచ్చే బడ్జెట్‌లో 20వేల కోట్ల రూపాయల నిధులను కేటాయించేలా కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తీసుకువస్తామని కేటీఆర్ తెలిపారు. బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్లతో పాటు బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని గ్రామ స్థాయి వరకు వివిధ రూపాల్లో తీసుకువెళ్లాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు చేపట్టవలసిన కార్యాచరణ పైన కేటీఆర్ పలు సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీసీ వర్గాలకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశంలోని ఏ ఇతర ప్రభుత్వ చరిత్రలో ఎప్పుడూ చేసిన దాఖలాలు లేవని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ముఖ్యంగా కుల వృత్తులకు సహకారం అందించడం నుంచి మొదలుకొని విద్యారంగంలో ఏర్పాటుచేసిన విద్యా సంస్థల వరకు బీసీ వర్గాలకు కేసీఆర్ చేసిన మేలును తెలంగాణలోని బీసీలు గుర్తుంచుకున్నారని, వారంతా కేసీఆర్ వెంటే ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్.. కాంగ్రెస్ పార్టీ 42 శాతం రిజర్వేషన్ల పేరుతో చేస్తున్న మోసంపై ఒక పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని పార్టీ నేతలంతా ప్రజల్లోకి తీసుకువెళ్తారని తెలియజేశారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణను త్వరలోనే పార్టీకి అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, శాసన మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్, జోగు రామన్న, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబం యూనిట్‌గా స్మార్ట్ కార్డు

మొదటి తరువాయి

కొన్ని పథకాలకు లబ్దిదారుల ఎంపికలో ఎదురవుతున్న సవాళ్లు కూడా ఈ వ్యవస్థ ద్వారా పరిష్కారం అవుతాయని అన్నారు. సచివాలయంలో ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌పై చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని, ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించాలని, వచ్చే ఏడాది జూన్‌లోగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డును జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. రియల్ టైమ్ గవర్నెన్స్ నిర్వహిస్తున్న డేటా లేక్ ద్వారా సమాచార సేకరణ జరగాలి. రాష్ట్రంలోని 1.4 కోట్ల కుటుంబాలకు వచ్చే ఏడాది జూన్ నాటికి క్యూఆర్ కోడ్‌తో కూడిన ఫ్యామిలీ కార్డును జారీ చేయాలన్నారు. 25 రకాల వివరాలతో పాటు పీ4 లాంటి అంశాలను అందులో చేర్చాలి. ఆర్టీజీఎస్ వద్ద ఉన్న సమాచారాన్ని ప్రామాణికం గా తీసుకుని ఇతర ప్రభుత్వ శాఖలు వినియోగించుకోవాలి. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలి. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలి. కేవలం పెన్షన్లు, రేషన్ వంటి పథకాల వివరాలకు మాత్రమే ఈ ఎఫ్‌బీఎంఎస్ వ్యవస్థను పరిమితం చేయొద్దు. పౌరులకు చెందిన అన్ని వివరాలూ నమోదు చేసేలా ఈ కార్డు ఉండాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలి. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా రూపొందించాలని అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా లేక్‌తో కుటుంబం, వ్యక్తుల వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాలు, పౌరసేవల పర్యవేక్షణకు స్మార్ట్ ఫ్యామిలీ కార్డ్ ఒక్కటే ఉంటుందని తెలిపారు. కుటుంబ సాధికారిత కోసం ఈ వ్యవస్థను వినియోగిం చాలని చంద్రబాబు సూచించారు. కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టం అమలు చేయాలని సీఎం పేర్కొన్నారు. స్టాటిక్ డేటా, డైనమిక్ డేటా వివరాలను కూడా ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలన్నారు. వాక్సినేషన్, ఆధార్, ఎఫ్‌బీఎంఎస్ ఐడీ, కుల ధృవీకరణ, పౌష్టికాహారం, రేషన్ కార్డు, స్కాలర్‌షిప్, పెన్షన్లు సహా వేర్వేరు ప్రభుత్వ పథకాలు, సేవలకు సంబంధించిన వివరాలన్నీ ఈ కార్డు ద్వారా ట్రాకింగ్ జరిగేలా చూడాలన్నారు. ఆధార్ సహా అన్ని వివరాలు ఈ ఒక్క కార్డు ద్వారానే తెలిసేలా రూపొందించాలని చెప్పారు.

## త్వరలోనే పంచాయితీ ఎన్నికలు

**రెండుమూడు రోజుల్లో నోటిఫికేషన్**
**కొడంగల్ పర్యటనలో సిఎం రేవంత్ వెల్లడి**

**కొడంగల్,**




:రాష్ట్రంలో త్వరలోనే సర్పంచ్ ఎన్నికలు రాబోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. రెండు మూడు రోజుల్లో నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అభివృద్ధిని అడ్డుకునేవాళ్లను ఈ ఎన్నికల్లో ఎన్నుకోవద్దని సూచించారు. అభివృద్ధి చేసే వారికే అండగా నిలవండి అని కోరారు. సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ రాజ్యాన్ని మహిళలు ఆశీర్వదించాలని కోరారు. సర్పంచ్ ఎన్నికల కోసం రాజకీయాలను పక్కనబెట్టాలని సూచించారు. అభివృద్ధి విషయంలో అంతా ఒక్కటే అని సంకేతమివ్వాలని సూచించారు. కొడంగల్‌లో పర్యటన సందర్భంగా అక్షయ పాత్ర కిచెన్‌కు సీఎం రేవంత్ రెడ్డి భూమిపూజ చేశారు. అలాగే రూ.103కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఫ్లలె వెలుగు బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..రూ.5వేల కోట్లతో కొడంగల్‌లో ఎడ్యుకేషన్ క్యాంపస్ నిర్మిస్తామని.. రాష్ట్రం నలుమూలల నుంచి చదువు కోసం కొడంగల్‌కు వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. కొడంగల్‌ను అంతర్జాతీయ ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఢిల్లీకి నోయిడా తరహాలో కొడంగల్ మారబోతోందని పేర్కొన్నారు.

## గ్యాస్ ఛాంబర్‌లా ఢిల్లీ..

**సగం మంది ఉద్యోగులకు వర్క్‌ఫ్రమ్ హెూమ్..!**

**న్యూఢిల్లీ,**



దేశ రాజధాని ఢిల్లీలో రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యం తీవ్రత, పెల్లుబికుతున్న నిరసనల దృష్ట్యా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చలికాలంలో నగరం గ్యాస్ ఛాంబర్‌లా మారిన వేళ ప్రైవేట్ కంపెనీలు తమ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ ఇవ్వాలని ఆదేశించింది. తమ ఉద్యోగుల్లో సగం మందిని ఇంటి నుంచే పని చేసేలా.. మిగతా సగం మంది ఆఫీసుకు వచ్చేలా చూడాలని ఆయా సంస్థలను కోరింది ప్రభుత్వం. పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 లోని సెక్షన్ 5లో పేర్కొన్న నిబంధలన ప్రకారం పర్యావరణ శాఖ, అటవీ శాఖ ప్రైవేట్ కంపెనీలకు ఈ ఆదేశాలను జారీ చేసింది. ప్రస్తుతం ఢిల్లీలో గాలి నాణ్యత దారుణంగా పడిపోయింది. చలికాలంలో కాలుష్యం తీవ్రత ఆందోళన రేకెత్తిస్తోంది. PM2.5, PM10 నిర్ణీత మోతాదు కంటే ఎక్కువగా నమోదయ్యాయి. దాంతో, రేఖా గుప్తా నేతృత్వంలోని ప్రభుత్వం కాలుష్య నియంత్రణ చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలోనే ప్రైవేట్ కంపెనీలు తమ ఉద్యోగుల్లో సగం మందికి వర్క్ ఫ్రమ్ హెూమ్ ఇవ్వాలని ఆదేశించింది. ప్రస్తుత పరిస్థితుల్లో తప్పనిసరిగా ఈ నియమాన్ని పాటించాలని సదరు సంస్థలకు ఢిల్లీ గవర్నమెంట్ తేల్చి చెప్పింది.

# హిడ్మా ఎన్కౌంటర్ బూటకం...

**-కేంద్రం ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి.**
**-మావోయిస్ట్ పార్టీతో శాంతి చర్చలు జరపాలి..**
**-సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే అన్ని ఎన్కౌంటర్ల పై న్యాయవిచారణ జరిపించాలి...**
**-గోదావరిఖని రౌండ్ టేబుల్ సమావేశం....**
**-నవంబర్ 29న గోదావరిఖని లో ప్రజాసంఘాల నిరసన...**



**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్24**
మావోయిస్టులను ఏరివేస్తామని ఆపరేషన్ కగార్ పేరుతో ఛత్తీస్గఢ్, కర్రె గుట్టలో ఉన్న ఆదివాసి ప్రజలను కేంద్ర ప్రభుత్వం మారణహోమం సృష్టించి వేలాది మంది ఆదివాసీ గిరిజన ప్రజలను, వందలాది మావోయిస్ట్ పార్టీ నాయకులను చంపుతుందని, వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీలతో కలిసి డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం హెచ్చరించారు. సోమవారం గోదావరిఖనిలోని సిరి ఫంక్షన్ హాల్ లో ఆపరేషన్ కగార్ వెంటనే నిలిపివేయడంతో పాటు బూటకపు ఎన్కౌంటర్లపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చే న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ అన్ని వామపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో గోదావరిఖనిలోని సిరి ఫంక్షన్ హాల్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వక్తలు మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం మార్చి 2026 లోపు దేశంలో మావోయిస్టులను లేకుండా మట్టు పెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టుల ను, ఆదివాసీ గిరిజన ప్రజలను మారణహోమం సృష్టించి చంపుతుందని విమర్శించారు. ఛత్తీస్గఢ్ లో ఉన్న మావోయిస్టుల తో పాటు ఆదివాసి ప్రజలను అకారణంగా కేంద్ర బలగాలను రంగంలోకి దింపి చంపుతున్నారని, ఎంతో మంది అమాయక ప్రజలు, మావోయిస్టులు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని ఆయన పేర్కొన్నారు. మావోయిస్టులు ఈ దేశ ప్రజలని, వారు ఎక్కడ నుండో రాలేదని, ఎక్కడైతే అణిచివేత ఉంటుందో అక్కడి ప్రజల రక్షణ కోసం, వారి హక్కుల సాధన కోసం మావోయిస్టులు ఉంటూ ప్రజల అణిచివేత కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, ఆరు నెలల పాటు కాల్పులు విరమణ చేశామని మావోయిస్టులు కేంద్ర ప్రభుత్వం కు లేఖలు రాశారని, అదేవిధంగా సిపిఐ పార్టీ కూడా కేంద్ర ప్రభుత్వం కు లేఖ రాయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆపరేషన్ కగార్ ను నిలిపి వేసేది లేదని 2026 మార్చి లోపు మావోయిస్టుల ను అంతం చేయడమే కేంద్ర ప్రభుత్వ నిర్ణయమని ఆయన ప్రకటించడాన్ని సిపిఐ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్పోరేట్ కంపెనీల కు ఖనిజ సంపదను దోచి పెట్టడానికే ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన ప్రజలను, మావోయిస్టుల ను బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తూ మారణహోమం సృష్టించి ప్రజలను భయాందోళనలకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ మొండి వైఖరి విడనాడి ఆపరేషన్ కగార్ ను నిలిపి వేయాలని, లేకుంటే వామపక్ష పార్టీల తో కలిసి సిపిఐ పార్టీ లీడు తీసుకొని డిల్లీ ముట్టడి కి పిలుపు నిస్తామని ఆయన హెచ్చరించారు. ఆపరేషన్ నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 29 న గోదావరిఖనిలో అన్ని వామపక్ష పార్టీలు అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశం లో వామపక్ష పార్టీలు ప్రజా సంఘాల నాయకులు కె. విశ్వనాథ్, ఈ. నరేష్, వేల్పుల కుమారస్వామి, మాదన కుమారస్వామి, ఏలేశ్వరం వెంకటేష్, గౌతం గోవర్ధన్, కె.కనకరాజ్, భిక్షపతి, మర్కా పూరి సూర్య, శనిగరపు చంద్రశేఖర్, ముడిమడుగుల మల్లన్న, రేణుకుంట్ల ప్రీతం, వై. లెనిన్,రాజేశం, దుర్గయ్య, నరసయ్య, కరీం, నార వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ మత్స్య దినోత్సవం



**హైదరాబాద్, నవంబర్ 24 (అక్షర వేదం) :**
ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగపుత్రుల వల విసిరే పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్స్య కారుల సంక్షేమానికి కృషి చేయాలని, వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గంగపుత్రుల కుల వృత్తి అన్యాక్రాంతం అవుతుందని, కుల వృత్తి కాపాడుకోవాలనే ఉద్దేశంతో ఈ పోటీలు నిర్వహించినట్లు తెలంగాణ గంగపుత్ర మహసభ అధ్యక్షుడు ఆర్.కె.ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు బెస్త ఉపేందర్, మెట్టు శివలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 72 ఏళ్ల వృద్ధురాలి ప్రాణాలు కాపాడిన కేర్ వైద్యులు



**హైదరాబాద్, నవంబర్ 24 (అక్షర వేదం) :**
మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ లో నల్గొండకు చెందిన 72 ఏళ్ల వృద్ధురాలు ప్రాణాపాయ పరిస్థితిలో ఉన్నప్పటికీ, అధిక రిస్క్ తో కూడిన లాపరోస్కోపిక్ పిత్తాశయ శస్త్రచికిత్సను విజయ వంతంగా నిర్వహించినట్లు మలక్‌పేట కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్ ఎడ్లా సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ కిడ్నీ ఫెయిల్యూర్, షుగర్, బీపీ వంటి దీర్ఘ కాలిక వ్యాధులతో ఆస్పత్రికి చేరుకున్న ఆమెకు సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, రోబోటిక్ సర్జరీ విభాగం సీనియర్ కన్సల్టెంట్, హెడ్ డా.భూపతి రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలోని బృందం లాపరోస్కోపిక్ అథెసియోలిసిస్, కోలిసిస్టెక్టమీతో పాటు పూర్తి పెరిటోనియల్ వాష్ నిర్వహించిందని తెలిపారు.

# కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ విధానాలను ఖండించిన సింగరేణి కార్మిక సంఘాలు..






**-మోడీ ప్రభుత్వ విధానాలతో కార్మిక వర్గానికి తీరని అన్యాయం..**
**-నాలుగు లేబర్ కోడ్స్ గెజిట్ ఉపసంహరించుకోవాలి లేదంటే నిరవధిక సమ్మెకు వెనుకాడం..**

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్24**
సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ కోరిమి రాజ్ కుమార్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, ఐ ఎన్ టి ఎస్ నాయకులు వడ్డేపల్లి దాస్, తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి పాల్గొని మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ బోర్డుల వలన భారతదేశ కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 70 ఏళ్లుగా కార్మికుల హక్కులపై కార్మిక సంఘాలు సాధించుకున్న హక్కులను కాలరాశి నాలుగు లేబర్ కోడిగా విభజించి డిజిట్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. నూతనంగా కార్మిక సంఘాలు ఏర్పాడాలంటే కనీసం 300 మంది సభ్యులు ఉంటేనే సాధ్యమవుతుందని మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మికులు, రైతులకు, బ్యాంకింగ్ వర్గానికి పారిశ్రామికీకరణకి తీవ్ర విఘాతం కలిగే చర్యలు చేపడుతున్నారని అన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఉద్యమం చేపట్టాయని, సింగరేణిలో కూడా అన్ని కార్మిక సంఘాలు కలిసి ఐక్యంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. 26న కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేయడంతో పాటు సాయంత్రం జి ఎం కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేపడతామని పిలుపునిచ్చారు. బి ఎం ఎస్ తప్ప అన్ని కార్మిక సంఘాలు ఏకతాటిపై వచ్చి ఉద్యమానికి సహకరించాలని కోరారు. కార్మికుల హక్కుల రక్షణకు కార్మిక సంఘాల ఉనికి కాపాడేందుకు అవసరమైతే నిరవధిక సమ్మెలకు కూడా వెనుకాడమని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు మడ్డి ఎల్లయ్య, ఆరేల్లి పోషం, నరహరి, రాజమౌళి, మేదరి సారయ్య, చెల్పూరి సతీష్, కచ్చుకాయల సదానందం, టైసన్ శ్రీనివాస్ ఎంఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# త్రీడి ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణకి జేఎన్టీయూహెచ్ యంగ్ అచీవర్ అవార్డు

**- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,ఐ.టి మంత్రి శ్రీధర్ బాబు,కేశవరావు ల ప్రత్యేక ప్రశంసలు**



**అక్షర వేదం:నవంబర్ 24,రామగిరి**
జేఎన్టీయూ హైదరాబాద్ యూనివర్సిటీ స్థాపించబడి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా యూనివర్సిటీలో డైమండ్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.యూనివర్సిటీలో జరిగిన స్థానాలకు ఎదిగిన 19 మంది పూర్వ విద్యార్థులకు యంగ్ అచీవర్ అవార్డుని ప్రధానం చేశారు.జేఎన్టీయూ పూర్వ విద్యార్థుల్లో ఒకరైన త్రీడీ ఆర్టిస్ట్ ఎస్ఎస్ఆర్ కృష్ణకి ప్రధానం చేశారు. జేఎన్టీయూ కొండగట్టు నుంచి అవార్డుని గెలుచుకున్నది ఒక్కడే అవడం గర్వంగా ఉంది అన్నారు.డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు,ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి,జేఎన్టీయూ వీసీ, రెక్టార్,రిజిస్ట్రార్,విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరు మురళి,ప్రభుత్వం పెద్దలు కృష్ణ వేసిన త్రీడీ ఆర్ట్ చూసి,త్రీడీ పిల్లర్ పైన ఉత్సాహంగా నిల్చుని ఫోటోలు దిగి,ఎంతగానో ప్రశంసించారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు,మంత్రి శ్రీధర్ బాబు దక్షిణ భారతదేశంలో ఒక్కడే ఉండి,ఈ త్రీడి ఆర్ట్ ని అభివృద్ధి చేస్తున్నందుకు కృష్ణ ను ప్రశంసించారు.మంత్రి శ్రీధర్ బాబు తను ఒక మారుమూల ప్రాంతం ఆయన మంథని నుంచి వచ్చానని,అదే ప్రాంతం నుంచి ఒక అంతర్జాతీయ స్థాయి త్రీడీ ఆర్టిస్ట్ కృష్ణ ఎదగడం మంథనికి గర్వకారణమని ప్రత్యేకంగా సభాముఖంగా ప్రశంసించారు.

# వృద్ధురాలి దీనస్థితికి చలించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 24:**
అందరూ ఉండి అనాధల మారిన ఓ వృద్ధురాలి దీనస్థితినీ చూసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ చలించిపోయారు.వృద్ధురాలికి ఆ శ్రయం కల్పించేలా చర్యలు తీసుకో వాలని ఆదేశంకోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశా లలో చెస్ బోర్డ్స్ పంపిణీ కార్యక్ర మానికి హాజరైన ఎమ్మెల్యే తిరుగు ప్రయాణంలో పక్కనే నిర్మాణంలో ఉన్న భవనం వద్ద ఆరు బయట మెట్లపై బట్టల సామగ్రి తో ఉన్న వృ ద్ధురాలిని ఆయన గమనించారు. అందరూ ఉండి అనాధల మారిన ఓ వృద్ధురాలి దీనస్థితినీ చూసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల చలించిపోయారు. వృ ద్ధురాలి గురించి వివరాలు అడి గా రు తనది కథలాపూర్ మండలం లోని బొమ్మెన గ్రామం అని తెలిపిం ది.భర్త కాలం చేశారని , పిల్లలు అం దరూ ఉన్నత స్థితిలోనే ఉన్నారని, వృద్ధాప్యంలో అనాథగా వదిలేశార ని వాపోయింది.తనకు గ్రామంలో ఎవరు ఇల్లు కిరాయికి ఇవ్వడం లే దని అందుకే కోరుట్లకు వచ్చి ఇక్క డ ఆశ్రయం పొందుతున్నట్లు తెలి పింది.ఎవరైనా బుక్కడంతా కూడు పెడితే కడుపు నింపుకుంటున్నాన ని,



దొరకన్నాడు పస్తులు ఉండాల్సి వస్తుందని రోధించింది.వృద్ధురాలి పరిస్థితిని వెంటనే కోరుట్ల ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఆమె కు న్యాయం చేయాలని, అవసర మైతే షెల్టర్ హోమ్ కు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# సింగరేణిలో ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి...

**- నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేసేంతవరకు ఉద్యమించాలి: ఐ కృష్ణ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు.**




**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్24**
కార్మికుల హక్కుల కాల రాయడం కోరకే కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక హక్కులను కాలరాసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చి కార్మికుల కు తీరని అన్యాయానికి ఒడిగట్టిందని ఐ కృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో సింగరేణి ఐక్య కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. 70 ఏళ్ల క్రితం కార్మిక రక్షణ చట్టాలు సాధించుకున్నామని, కార్మిక సంఘాల ఐక్యతను దెబ్బకొట్టేందుకు మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా ఆమోదించి గత 21న గెజిట్ విడుదల చేసిందని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు ఎన్ని ఆందోళనలు చేసిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, కార్మిక సంఘాలు కార్మికులు ఐక్యతగా ముందుకు సాగి ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వం మెడలు వంచాల్సిందేనని కార్మిక వర్గం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ వెంకన్న, రాజనర్సు, బి అశోక్, వీరేందర్, రాయపోషం, ప్రసాద్, కొమురయ్య, ప్రేమ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వేదికలపై భారత క్రీడాకారులు అదరగొట్టేస్తున్నారు.

**- 2025 భారత్ కి కలిసొచ్చిన సంవత్సరం క్రీడల్లో .**



**అక్షర వేదం/హైదరాబాద్:-నవంబర్ 24 .**
ఈ ఒక్క ఏడాదిలోనే నాలుగు ప్రపంచకప్‌లు సాధించారు. టీమిండియా పురుషుల జట్టు 20 ప్రపంచకప్ సాధించగా, మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ సాధించింది..నిన్న అంధ మహిళల టీ20 ప్రపంచకప్‌లోనూ భారత జట్టు విజయం సాధించి.. వరల్డ్ కప్ కైవసం చేసుకుంది. తాజాగా భారత్‌కు మరో వరల్డ్ కప్ దక్కింది. మహిళల కబడ్డీ ప్రపంచకప్(2025 కబడ్డీ వరల్డ్ కప్) విజేతగా భారత్ నిలిచింది. ఫైనల్‌లో చైనీస్ తైపీ జట్టును మట్టికరిపించింది. చైనీస్ తైపీ జట్టును 35-28 తేడాతో భారత్ ఓడించింది. వరుసగా రెండోసారి కబడ్డీ ప్రపంచకప్ విజేతగా భారత్ నిలవడంతో అంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. జట్టుకు అభినందనలు తెలియజేస్తున్నారు. రీతూ నేకి కెప్టెన్సీలో భారత మహిళా కబడ్డీ టీమ్ రికార్డు సృష్టించింది. ఈ జట్టులో ఐదుగురు హిమాచల్ ప్రదేశ్‌కి చెందిన వారే కావడం విశేషం.

## ఇందిరమ్మ మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం, ఆడబిడ్డలను అభిమానించే గౌరవించే ఇందిరమ్మ ప్రభుత్వం..



**అక్షర వేదం /మరిపెడ మండల కేంద్రం, ఇండోర్ స్టేడియం:-నవంబర్ 24.**
నేడు మరిపెడ మండల కేంద్రం ఇండోర్ స్టేడియంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజల శ్రేయస్సు కోసమే ప్రజాధనాన్ని ఉపయోగిస్తుందని అందులో భాగంగానే రైతుబంధు రైతు బీమా కొత్త రేషన్ కార్డు ప్రతి ఇంటికి సన్న బియ్యం నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు 200 యూనిట్ల ఉచిత కరెంటు మహిళలకు ఉచిత బస్సు ఇలా ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్క రూపాయి ప్రజల శ్రేయస్సు కొరకు కోసం ఉపయోగిస్తుందని ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ కూడా ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయదని అన్నారు.

# ఎంపీ దళితుడేనని అధికారుల చిన్న చూపా..?

**ముదురుతున్న ఎంపీ ప్రోటోకాల్ ... నిరసన వ్యక్తం చేస్తున్న దళితులు, కాంగ్రెస్ దళిత నాయకులు...**
**సీఎం, లోక్ సభ, హ్యూమన్ రైట్స్, గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తాం సీనియర్ నాయకులు గుమ్మడి కుమార స్వామి.**




**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్24**
పెద్దపల్లి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగుతుందా..! ప్రైవేట్ పార్టీ కొనసాగుతుందా..? అధిష్టానం దృష్టి సారించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుమ్మడి కుమారస్వామి కోరారు. పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అధికారిక పర్యటనలో గత రెండు రోజుల క్రితం రామగుండంలో ఈఎస్ఐ ఆసుపత్రి స్థలాన్ని పరిశీలించేందుకు వస్తే స్థానిక రామగుండం మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుమ్మడి కుమారస్వామి మాట్లాడారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు నిర్వహించిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఎంపీకి కనీస గుర్తింపు ఇవ్వలేదని ప్రోటోకాల్ పాటించలేదని, అసలు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందా లేక ప్రైవేట్ పార్టీ ఏమైనా పని చేస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులనే అధికారులు విస్మరిస్తే ఏమనుకోవాలని ప్రశ్నించారు. రామగుండంలో హిందూ దేవాలయాలైన దారి మైసమ్మ, వేల్పమ్మ గుళ్లను రాత్రికి రాత్రే అధికారులు కూల్చివేయడం పొంతన లేని సమాధానాలు చెప్పడం పరిపాటయిందని గోదావరి నది తీరంలోని హిందూ స్మశాన వాటికలో సమాధులను సింగరేణి కూల్చడం హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ ప్రజలు ఆనందోత్సాహాల నడుమ జరుపుకునే దసరా ఉత్సవాలను ఎక్కడా లేనివిధంగా దీపావళికి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు అధికారుల తీరును జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఎంపీ ప్రోటోకాల్ విషయంలో ఎస్సీ కమిషన్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. సింగరేణి చేస్తున్న సమాధుల తొలగింపులను గ్రీన్ ట్రిబ్యునల్ దృష్టికి తీసుకు వెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగరావు పాల్గొన్నారు.

# మహిళల సర్వతో ముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-కోరుట్ల మండలంలో ఇందిరా మహి ళా శక్తి చీరల పంపిణీ కా ర్యక్రమం**
**-రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అ డ్లూరి లక్ష్మణ్ కుమార్**



**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 24:**
మహిళల సర్వతోముఖాభివృద్ధి మా ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని వారిని ఉన్నత స్థానంలో నిలుపు తామని రాష్ట్ర ఎస్సీ ఎస్టి వయోవృ ద్ధుల వికలాంగుల ట్రాన్స్ జెండర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమా ర్ అన్నారు కోరుట్ల మండలం మో హన్ రావు పేట గ్రామంలో గల ఓ ఫంక్షన్ హాల్ లో సంక్షేమ శాఖ మం త్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఇందిరా మహిళా శక్తి చీర ల పంపిణీ కార్యక్రమంలో కోరుట్ల ని యోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ కోరుట్ల నియోజకవ ర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జిల్లా వివిధ శాఖల అధికారులతో కలిసి మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూ రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ మహిళా సంఘాలు నిర్ణయించిన గ్రామ మండల సమాఖ్య బాధ్యులు చీరల పంపిణీ బాధ్యతను తీసుకొ ని ప్రతి మహిళకూ చీరలు అందేలా చూడాలన్నారు మహిళలు ఐక్యం గా ఉండాలనే సందేశంతో చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు మ హిళలు ఆర్థికాభివృద్ధి సాధించాల నే ఉద్దేశంతో వడ్డీ లేని రుణాలకు సంబంధించిన వడ్డీని బ్యాంకులకు ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు రైస్ మిల్లులు సోలార్ ప్లాంట్లు క్యాం టీన్లు పెట్రోల్ బంకుల ఏర్పాటు బ స్సుల కొనుగోలు వంటి వ్యాపారం లో మహిళా సంఘాలకు ప్రభుత్వం తోడ్పాటునిస్తూ వారిని ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చూస్తోందన్నా రు ఆడబిడ్డల ఆశీర్వాదం అన్ని దేవుళ్ళ కంటే ఉన్నతమైందని తెలి పారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహి ళల సంక్షేమం అభివృద్ధి కోసం అధి క ప్రాధాన్యత ఇస్తున్నామని తెలి పారు అనంతరం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా అర్హులైన మహిళలందరికి చీరలు పంపిణీ చేయాలని కోరారు అదేవిధంగా మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్విని యోగం చేసుకోని ప్రతి మహిళా ఉ న్నత స్థాయికి రావాలని ఆకాంక్షిం చారు అనంతరం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ మాట్లాడుతూ చీరల పంపిణీ కార్యక్రమం ను అర్హులైన మహిళలందరికి చీరలు అందే వి ధంగా చూడాలని అలాగే సోమవా రం చీరల పంపిణీ కార్యక్రమం పూ ర్తి చేయాలనీ పంపిణీ చేయబడ్డ మహిళల వివరాలను ఫోటో ను మొబైల్ ఆప్ లో పొందుపర్చాలని తెలిపారు తదనంతరం మహిళల కు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జివాకర్ రెడ్డి డిఆర్డీవో రఘువరన్ ఎమ్మార్వో కృ ష్ణ చైతన్య ఎంపిడివో రామకృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు మండల గ్రా మ సమాఖ్య మహిళలు తదితరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు: డిసిపి

**- ఖని ఏసిపి ఆఫీస్, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిసిపి భూక్య రామ్ రెడ్డి.**

**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్24**
పెద్దపల్లి జిల్లా డిసిపి గా భూక్య రామ్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొట్టమొదటిసారిగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు. సోమవారం గోదావరిఖని సబ్ డివిజనల్ కార్యాలయాన్ని సందర్శించారు. డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు, నేర నియంత్రణ చర్యలు, ప్రజలతో పోలీసులు పనితీరు ప్రజాసేవల అమలు విధానాన్ని పరిశీలించారు. సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు పోలీస్ స్టేషన్ పరిసరాలు రిసెప్షన్ సెంటర్ సందర్శించి






రికార్డులు పరిశీలించారు స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల మర్యాదగా వ్యవహరిస్తూ ఫిర్యాదుల సమస్య సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు పోలీసులపై నమ్మకం భరోసా కలిగే విధంగా వ్యవహరించాలని డిసిపి పేర్కొన్నారు. స్టేషన్ పరిధిలో గరిష్టంగా రికార్డు అయ్యే నేరాలపై విచారించారు రౌడీషీటర్లు అనుమానితుల పట్ల కఠినంగా వ్యవహరించాలని, గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి సరఫరా విక్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు మత్తు పదార్థాల నియంత్రణకు ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసిపి ఎం రమేష్, సిఐ ఇంద్రసేనారెడ్డి, భీమేష్, రమేష్, అనూష సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రస్థాయి, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు సహకారం అందిస్తాం





**-జియాగూడలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కల నెరవేరుస్తా : కార్పొరేటర్ బోహిని దర్శన్ ప్రకటన**
**-ఐఎంఎస్ క్రికెట్ టోర్నమెంట్ ట్రోఫీని ఆవిష్కరించిన కార్పొరేటర్ బోహిని దర్శన్, మిథిలేష్ కుమార్**
**-క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన కార్పొరేటర్ బోహిని దర్శన్, మిథిలేష్ కుమార్, విద్యార్థులు**

హైదరాబాద్, నవంబర్ 24 (అక్షర వేదం) : జియాగూడలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ కల నెరవేరుస్తానని కార్పొరేటర్ బోహిని దర్శన్ ప్రకటించారు. అంతేకాకుండా రాష్ట్రస్థాయి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వందేమాతరం గేయం 150 వసంతాలు పూర్తిచేసుకోవడాన్ని పురస్కరించుకొని జియాగూడలోని ఇంద్రాణి మహావిద్యాలయ హైస్కూల్ ఆధ్వర్యంలో జియాగూడ బల్దియా కాలనీ మున్సిపల్ క్రీడామైదానం వేదికగా ఈనెల 24, 25, 26వ తేదీలలో వరుసగా మూడు రో పాటు నిర్వహించనున్న ఐఎంఎస్ క్రికెట్ టోర్నమెంట్ సీజన్- 02 క్రికెట్ టోర్నమెంట్ను సోమవారం బోహిని దర్శన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ అండ్ కరస్పాండెంట్ ఎమ్ మిథిలేష్ కుమార్, క్రీడల విభాగం కన్వీనర్ ప్రియాంశు శ్రీవాస్తవ్, హెచ్.ఓ.డి.లు ఇంద్రాణి, అశోక్ కుమార్, తెలుగుదేశం పార్టీ జియాగూడ డివిజన్ అధ్యక్షుడు కె.నర్సింల్ రావులతో కలిసి బోహిని దర్శన్ క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన ట్రోఫీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బోహిని దర్శన్ మాట్లాడుతూ విద్యతో పాటు విద్యార్థులను క్రీడల్లోనూ ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతీ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనా ఉందన్నారు. క్రీడలు విద్యార్థుల శారీరక మానసిక వికాసానికి, భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో చక్కటి భవిష్యత్తును నిర్మించుకునేందుకు ఎంతగానో దోహదపడుతాయని అన్నారు. ఇంద్రాణి మహావిద్యాలయ స్కూల్ ప్రిన్సిపల్ కరస్పాండెంట్ ఎమ్.మిథిలేష్ కుమార్ మాట్లాడుతూ 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ క్రికెట్ పోటీలలో తలపడుతున్నారని, ఈనెల 25న సెమీ ఫైనల్స్, 26న ఫైనల్స్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ కన్వీనర్ ప్రియాంశు శ్రీవాస్తవ్, హెచ్ ఓడి లు ఇంద్రాణి, అశోక్ కుమార్ వైస్ ప్రిన్సిపల్ దివ్యజ్యోతి, కో-ఆర్డినేటర్ సింధూజ, స్కూల్ ఇంఛార్జి శ్వేత యాక్టివిటీ ఇంఛార్జి మీనాక్షి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు తీరని అన్యాయం

**-బీసీలతో చర్చించిన తర్వాతనే రిజర్వేషన్లు ప్రకటించాలి**
**-బీసీ జేఏసీ కన్వీనర్ జో రీ గ ల శ్రీనివాస్ డిమాండ్**




అక్షర వేదం/హైదరాబాద్

త్వరలో జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలలో రాష్ట్రంలోని అధికారులు ఎలాంటి శాస్త్రీయత లేకుండా తమకు ఇష్టం వచ్చినట్లు రిజర్వేషన్లు కేటాయింపులు చేశారని, అధికారులు చేసిన తప్పిదాల మూలంగా బీసీలకు గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల కంటే ప్రస్తుతం జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందని బీసీ జేఏసీ కన్వీనర్ జో రీ గ ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో ఆరోపించారు 42 శాతం రిజర్వేషన్లు దేవుడెరుగు కానీ ఉన్న బీసీ రిజర్వేషన్ల కే రాష్ట్ర ప్రభుత్వం గండి కోడుతుందని రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బీసీ రిజర్వేషన్లు అతి తక్కువ కేటాయించి అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు 2019 సంవత్సరంలో జరిగిన పంచాయతీ ఎన్నికలలో బీసీలకు 18 శాతం నుండి 22 శాతం వరకు బీసీ రిజర్వేషన్లు అమలు జరిగితే ప్రస్తుతం జరగబోయే ఎన్నికలలో 16% నుండి 20% వరకే రిజర్వేషన్ల ను కేటాయించారని, అనేక డివిజన్ల లో, మండలాలలో బీసీలకు ఒక్కటి కూడా సర్పంచ్ సీటు రిజర్వు కాలేదని, మండలాల వారీగా చూస్తే ఒక మండలంలో గత ఎన్నికలలో కంటే కనీసం రెండు మూడు గ్రామాల బీసీ కోటను తగ్గించారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో బీసీ రిజర్వేషన్ కోటాను తగ్గించి జనరల్ కోట ను పెంచారని, దీనిని బట్టి చూస్తే బీసీలకు రావలసిన సర్పంచ్ స్థానాలను అగ్రకులాలకు కట్టబెట్టాలని కుట్ర ఇందులో దాగి ఉందని ఆయన ఆరోపించారు, రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన అన్ని వివరాలను సేకరించి అతి త్వరలోనే సి ఎస్ ను కలిసి ఫిర్యాదు చేస్తామని, వారు న్యాయం చేయకుంటే కోర్టుల ద్వారా పోరాటం చేస్తామని ఆయన హెచ్చరించారు .కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ మంత్రులు, ప్రజాప్రతినిధులు బీసీలకు జరుగుతున్న అన్యాయంపై స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. రేపు 25 మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం, 30 న చలో హైదరాబాద్, డిసెంబర్ 8 న చలో ఢిల్లీ కార్యక్రమాలను నిర్వహించి బీసీ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని ఆయన

# పదవి లేకుండానే డా.వివేక్ 'గేమ్ ఛేంజర్'



అక్షర వేదం /మహబూబాబాద్ జిల్లా :- నవంబర్ 24.

మహబూబాబాద్‌లో డాక్టర్ వివేక్ హవా-రాజకీయాల్లోకి రాకుండానే 'గేమ్ ఛేంజర్'గా ఎందుకు ఉన్నాడో ? మహబూబాబాద్ జిల్లాలో ఈ మధ్య ఒక్క పేరు బాగా వినిపిస్తోందీ-డాక్టర్ వివేక్. ఎప్పుడూ రాజకీయాల్లో అడుగుపెట్టలేదు, ఎలాంటి పదవి కూడా చేపట్టలేదు. అయినా కూడా, ప్రజల్లో వున్న క్రేజ్ చూసినట్టు అయితే, వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్లలో ఆయనే "గేమ్ ఛేంజర్" అంటున్నారు చాలా మంది.అయ్యా, డాక్టర్ వివేక్ ఎవరు?డాక్టర్ వివేక్ అన్న పేరు వస్తే, ఇక్కడి వారు ఒక్కటే చెప్తారు - "మనోడే, మన అందరికీ అండగా వున్నోడే."ప్రజలకు ఎందుకు అంత అపేక్షన్?మహబూబాబాద్‌లో ఎవరైనా సమస్యతో ఆఫీస్ గేట్లు, నాయకుల ఇళ్ల దగ్గర తిరుగుతుంటారు. కాని డాక్టర్ వివేక్ దగ్గరికి వెళితే అంత తిరుగు ఉండదు.సాధారణంగా రాజకీయ నాయకులు చేసేది - హామీలు.ఆయన చేసేది - పని.ఎంత పెద్ద సమస్యైనా, తన పరిధికి మించినా కూడా దానిని సరైన వాళ్ల దగ్గరకు తీసుకెళ్ళి పరిష్కారం వచ్చేలా ప్రయత్నించేవాడు.అదీ కారణం,మహబూబాబాద్ ప్రజలతో ఆయనకు "మనిషితనం - మనసు" మీద నిర్మించిన బంధం, ఓటు మీద కాదు.
ఎలక్షన్స్‌లో హైలైట్ ఎలా అయ్యాడు?వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్లు దగ్గర పడుతున్నాయి. ఈసారి ప్రజల్లో ఒక మాట రౌండ్ అవుతోంది.

## ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా పర్యటన.



అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా :- నవంబర్ 24.

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మీడియా సమావేశంలో ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఏపాల్...

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా జడ్జి నూతన ఎస్పీ కు స్వాగతం పలికారు.



అక్షర వేదం/మహబూబాబాద్ జిల్లా:-నవంబర్ 24.

మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు సెషన్స్ జడ్జి మొహమ్మద్ అబ్దుల్ రఫీ ని మర్యాద పూర్వకంగా కలిసిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్...

# నిజంగా నేను ఊహించని అదృష్టం..



అక్షర వేదం /కురవి మండల కేంద్రం ,ప్రశాంతి నిలయం :-నవంబర్ 24.

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలను కన్వీనర్ గా ఉండి నిర్వహించే అవకాశం..ప్రపంచమంతా పుట్టపర్తి వైపు చూసేలా ఘనంగా లక్షలాదిమంది భక్తుల సమక్షంలో భగవాన్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి..భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, సుప్రీంకోర్టు ప్రధానన్యాయమూర్తి, గవర్నర్ లు, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రుల, ఎందరో మాజీలు, మరెందరెందరో తాజా ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా, సాంస్కృతిక, సిని, వ్యాపార రంగ మహోన్నత దిగ్గజాలు, సుమారు 118 దేశాల నుంచి వచ్చిన ఆయా దేశాల ప్రతినిధులు వేలాదిమంది వివివిఐపిలు బాబా మహాసమాధిని సందర్శించి భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవవేళ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా ఆశీస్సులు అందుకున్నారు..?? ఇదే క్రమంలో..కురవి లోని ప్రశాంతినిలయం లో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి శతజయంతి ఉత్సవాలను శ్రీసత్యసాయి సేవాసమితి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శతజయంతి వేళ శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గా కార్యక్రమాల నిర్వహణ సారద్య బాధ్యతలను నేను నిర్వహించడం బాబా వారు నాకు ప్రసాదించిన వరంగా నేను భావిస్తున్నాను... కురవి ప్రశాంతినిలయం వ్యవస్థాపక బాధ్యులు గండేపల్లి తిరుమలరావు-లక్ష్మి దంపతులు, వారి కుమారులు యశ్వంత్, తరుణ్ లు నన్ను కన్వీనర్ గా ఉండమన్నప్పుడు నేను ఊహించలేదు ఇంతటి మహాకార్యంలో నేను కీలకపాత్ర పోషించబోతున్నానని..!! మా.. కార్యవర్గ సభ్యులందరూ ఏకగ్రీవంగా నా.. నియామకాన్ని అంగీకరించినప్పుడు నేను అనుకోలేదు భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారే నన్ను తన సేవకు వీరి ద్వారా నియమకం చేసుకుంటున్నారని..బాబా వారు ప్రసాదించిన అవకాశం.., అదృష్టం.. నాతోపాటు, మా..శ్రీసత్యసాయి సేవాసమితి బాధ్యులందరినీ ఆవహించింది 22, 23 తేదీల్లో రెండు రోజులపాటు అలసట లేకుండా, అవాంతరాలు లేకుండా సమిష్టిగా, నిష్టగా.., శతజయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నాము.. తెల్లవారుజామున నగరసంకీర్తన కు అనుకున్న దానికన్నా ఎక్కువగానే భక్తులు హాజరయ్యారు. మహారుద్రాభిషేకం లోను ప్రశాంతి నిలయం కిక్కిరిసేలా భక్తులు హాజరయ్యారు. పదిగంటలకు దర్శనాలు ప్రారంభం కాగానే ఎందరెందరో ప్రముఖులు, ప్రజలు మధ్యాహ్నం 3గంటల వరకు కురవి ప్రశాంతినిలయం ను సందర్శించి బాబా వారి ఆశీస్సులు స్వీకరించారు. సాయంత్రం ఊహించని విధంగా వందలాది మందితో స్వామివారి మహా రథోత్సవం, శోభాయాత్ర జరిగింది.. కోలాటాలు, నృత్యాలు, భజనగీతాలు, సన్నాయి వాయిద్యాలు.. సాయిరాం.. సాయిరాం అంటూ నినాదాలు, బాణాసంచా మోతలు ఊరుఊరంతా హోరెత్తిపోయింది.., సాయి భక్తి పారవశ్యంతో కురవి మండలకేంద్రం పులకించిపోయింది. .తర్వాత జరిగిన కేక్ కటింగ్, ప్రముఖుల సందేశాలు, సన్మానాలు, మంగళహారతి, పవళింపుసేవ నిజంగా ఎంత.. అదృష్టం..బాబా వారి సంకల్పమే లేకుండా ఇంత ఘనంగా కార్యక్రమం జరిగి ఉండేదే కాదు.., భగవంతుడు తన కార్యాన్ని ఎలా జరిపించుకోవాలో అలా.. జరిపించుకుంటాడు.., అందుకు కావాల్సిన వారిని ఆయనే పాత్రదారులుగా ఎంపిక చేసుకుంటాడు.., సూత్రధారి ఆయనే.., కేవలం పాత్రధారులం మాత్రమే మనం.. జీవితకాలం హృదయంలో నిలిచిపోయే, కురవి చరిత్రలో నిలిచిపోయే ఇలాంటి మహాకార్యంలో నన్ను భాగం చేసిన భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి పాద పద్మాలకు సాష్టాంగ నమస్సులు సమర్పిస్తూ...బాబా వారే చెప్పించినట్లుగా జర్నలిస్ట్ యూనియన్ జిల్లాఅధ్యక్షునిగా పనివత్తిడిలో ఉండే నన్ను పిలిచి కన్వీనర్ ను చేసి తమ స్వంత కుటుంబ సభ్యునిలా ఆదరించే గండేపల్లి తిరుమలరావు-లక్ష్మి దంపతులకు, నన్ను వారి స్వంత బాబాయ్ లాగే చూసుకునే పిల్లలు యశ్వంత్, తరుణ్ లకు, కొత్తగా వచ్చిన మా..కోడలు సాయికృష్ణప్రియకు, నన్ను సోదరుడిలా, స్నేహితుడిలా బావించి ముందుకు నడిపిన మా.. శ్రీ సత్యసాయి సేవాసమితి కార్యవర్గానికి, మా.. ఆహ్వానాన్ని స్వీకరించి బాబా వారి జయంతి వేడుకల్లో భాగమైన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను...

**-మీ..అందరి అభిమానంతో.,**

నాకు జన్మనిచ్చిన బాపు-అమ్మ ల దీవెనలతో
బాబా వారి ఆశీస్సులతో..,
ఇంతటి మహాకార్యాన్ని కన్వీనర్ గా ముందుండి నడిపించే భాగ్యాన్ని దక్కించుకున్న
దన్యుడు...
మీ.. సిహెచ్ శ్రీనివాస్.,
కన్వీనర్.,
శ్రీ సత్యసాయి సేవాసమితి.,
కురవి...

# మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం...


**- రాష్ట్ర ఐటి మంత్రి డి.శ్రీధర్ బాబు**

**-మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక పాలసీ రూపకల్పన**

**-18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీర పంపిణీ**

**-ఇందిరా మహిళా శక్తి చీరలను గౌరవ మంత్రివర్యులు శ్రీధర్ బాబు తో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే విజయరామణారావుతో కలిసి పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్.**






**అక్షరవేదం/గోదావరిఖని: నవంబర్24**

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తుందని రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలో నిర్వహించిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ,మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు రవాణా కల్పిస్తే ప్రతిపక్షాలు తట్టుకోలేక పోతున్నాయని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వీరికి జూబ్లీహిల్స్ మహిళలు కర్రు కాల్చి వాత పెట్టారని మంత్రి తెలిపారు. గత 10 సంవత్సరాల పాలనలో ఎప్పుడైనా వడ్డి లేని రుణాలు అందించాలని ఆలోచన పాలకులకు రాలేదని, మన ప్రభుత్వం 5 సంవత్సరాల కాలంలో లక్ష కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజ్ ద్వారా వడ్డీ లేకుండా మహిళా సంఘాలకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొదటి ఏడాది వడ్డీ లేని రుణాలు కింద 9 కోట్ల రూపాయలు విడుదల చేసామని, ప్రస్తుత సంవత్సరం మరో 10 కోట్ల రూపాయలు విడుదల చేయబోతున్నామని అన్నారు. 2047 తెలంగాణ రైసింగ్ పాలసీ లో భాగంగా మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తూ కోటీశ్వరులను చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళలకు ప్రత్యేకంగా పారిశ్రామిక వాడలలో భూముల కేటాయింపుకు ఆలోచన చేస్తున్నామని అన్నారు. పేద కుటుంబంలోని మహిళలు ఇబ్బందులు పడవద్దని 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థిక వ్యవస్థను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోనే మహిళలకు సారే అందించాలని లక్ష్యంతో నాణ్యమైన చీరలను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డు లో పేరు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు పంపిణీ చేస్తామని అన్నారు. పట్టణ ప్రాంతంలోని మహిళలకు వచ్చే సంవత్సరం మహిళా దినోత్సవం సందర్భంగా చీరలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం 2లక్షల రూపాయల పంట రుణమాఫీ, ఎకరానికి 12,000 పెట్టుబడి సహాయం, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 రూపాయల బోనస్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులను బాగు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల రూపాయల పెంచామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన పనులు చేపట్టామని, రాబోయే 2 సంవత్సరాల కాలంలో ప్రతి పాఠశాల రూపురేఖలు పూర్తిస్థాయిలో మారుస్తామని అన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పెద్దపల్లిలో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో సిటి స్కాన్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజల సంక్షేమానికి పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు తమ ఆశీర్వాదం అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాల సిసిలు , విఓ లు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం వేగవంతంగా పూర్తి చేసి చీర అందుకున్న ప్రతి మహిళ ఫోటో యాప్ లో నమోదు చేయాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా మొదటి విడత కింద లక్షా 20 వేల ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరిట నాసిరకం చీరలు పంపిణీ చేసి మహిళలను అగౌరవ పరిచారని అన్నారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి మంచి డిజైన్ తో నాణ్యమైన చీరలను మహిళలకు అందిస్తున్నామని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నాణ్యమైన చీరను రేవంతన్న ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వడ్డీ లేని రుణాలు గత ప్రభుత్వం విస్మరిస్తే మన ప్రజా ప్రభుత్వం పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో మహిళలకు వడ్డి లేని రుణాలు పంపిణీ చేసి 4 కోట్ల 73 లక్షల రూపాయల వడ్డీ డబ్బులు మహిళా బ్యాంక్ ఖాతాలలో జమ చేశామని, ప్రస్తుత సంవత్సరానికి మరో 5 కోట్ల 23 లక్షల పైగా వడ్డీ డబ్బులను కూడా మహిళా సంఘాల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. మహిళ సంఘాలలోని మహిళలకు ప్రమాద బీమా, జీవిత బీమా కల్పించామని అన్నారు. సహజ మరణం పొందిన 79 మహిళల యొక్క 2 లక్షల రూపాయల రుణాలు మాఫీ చేశామని, ప్రమాదవశాత్తు 10 మంది మహిళలు మరణిస్తే 10 లక్షల రూపాయల చొప్పున బీమా సొమ్ము కుటుంబ సభ్యులకు అందించామని తెలిపారు. పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి బాగు చేయడం వల్ల ఓపి 3 రెట్లు పెరిగిందని, నెలకు 250 పైగా ప్రసవాలు జరుగుతున్నాయని, గర్భిణీ స్త్రీలకు అవసరమైన టిఫా స్కాన్ ఉచితంగా చేస్తున్నామని అన్నారు. ఆర్థోపెడిక్, కంటి శస్త్ర చికిత్సల విజయవంతంగా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి మహిళ మరో 10 మందికి ఉపాధి అందించే స్థాయికి ఎదిగే దిశగా సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు, యువత, కార్మికులు, మహిళల సంక్షేమమే అభ్యున్నతిగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ చిన్న, కుటీర పరిశ్రమల స్థాపనలో మహిళలు ముందు ఉండేలా చూస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో అద్దెకు ఆర్టిసి బస్సులు , పెట్రోల్ బంక్ ఏర్పాటు , సోలార్ విద్యుత్ ప్లాంట్ల స్థాపన వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఆర్.డి.ఓ.గంగయ్య, గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, తహసిల్దార్, ఎంపిడిఓ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మంథని ప్రాంతంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

**అక్షర వేదం/మంథని,నవంబర్24:**

మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు,శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం రోజున మంత్రి శ్రీధర్ బాబు మంథని మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు వేదిక వద్ద ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ వయత్రిస్ సౌజన్యంతో 850 కుట్టు మిషన్లతో మంథని ప్రాంతంలో డిఆర్డిఏ ఆధ్వర్యంలో 21 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, ఆర్టిసి అద్దె బస్సుల ఏర్పాటు,సోలార్ విద్యుత్ ప్లాంట్,పెట్రోల్ బంక్ ఏర్పాటు వంటి వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు.కుట్టు మిషన్ కేంద్రం ద్వారా మహిళలకు ఉపాధి లభిస్తుందని,ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం






అప్పగించిందని మంత్రి తెలిపారు.మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథనిలో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని,ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నాని మంత్రి తెలిపారు. మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం మంథని ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ సెంటర్,ఆర్ఓ ప్లాంటును,మంథని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు12 లక్షలతో స్కానింగ్ మిషన్,ఒక లక్షల 80 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్,లక్ష రూపాయలతో ఏర్పాటుచేసిన ఔట్ పేషెంట్ రూమ్,5 లక్షల రూపాయలతో నిర్మించిన పేషెంట్ వెయిటింగ్ హాల్,లక్ష రూపాయలతో కొనుగోలు చేసిన పిల్లల వార్మర్స్,12 లక్షల రూపాయలతో కొత్త ట్రాన్స్ఫార్మర్లు,ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్,సీసీ కెమెరాలు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్,మున్సిపల్ కమీషనర్ మనోహర్,తహసీల్దార్ కుమార స్వామి,డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఆర్. ఎస్ . ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**అక్షర వేదం/నల్గొండ టౌన్, బిసి హాస్టల్ :-నవంబర్ 24.**

జై భీమ్ మిత్రులారా నేడు జ్ఞాన యోధ డాక్టర్ ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ ప్రతిజ్ఞ దివాస్ సందర్భంగా బీసీ హాస్టల్ లో కేక్ కట్ చేసి డాక్టర్ ఆర్.ఎస్.పి గురించి మరియు స్వేరో నెట్వర్క్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులు నల్లగొండ జిల్లా కన్వీనర్ బొజ్జ పాండు జిల్లా నెట్వర్క్ అధికార ప్రతినిధి పగిల్ల శ్రీనివాస్ గణేష్ గోపి సన్నీ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓబులాపూర్ ,ఓబులాపూర్ తాండలకు ప్రత్యేక ఎంపీటీసీ ఏర్పాటు చేయాలంటూ కలెక్టర్‌కు వినతిపత్రం

**అక్షర వేదం/కోరుట్ల నవంబర్ 24:**



జగిత్యాల జిల్లా, మల్లాపూర్ మండ లందామరాజు పల్లి ఎంపీటీసీ పరి ధిలో ఉన్న ఓబులాపూర్ మరియు ఓబులాపూర్ తాండ పంచాయతీ లకు ప్రత్యేక ఎంపీటీసీ కేటాయిం చాలని కోరుతూ సోమవారం న్యా యవాది ఎర్ర రమేష్ జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ కి వినతిపత్రం స మర్పించారు.ప్రస్తుతం దామరాజు పల్లి ఎంపీటీసీ పరిధిలో దామరాజు పల్లి, సంగెం శ్రీరాంపూర్, ఓబులా పూర్ మరియు ఓబులాపూర్ తాం డ పంచాయతీలు ఉన్నాయి. నా లుగు గ్రామాలకు ఏకైక ఎంపీటీసీ ఉండటం వల్ల పరిపాలన, అభివృ ద్ధి, గ్రామ సమస్యలు పరిష్కారానికి సంబంధించిన అంశాల్లో ఓబులా పూర్ మరియు ఓబులాపూర్ తాం డ గ్రామాలు అనేక ఇబ్బందులు ఎ దుర్కొంటున్నాయి. ఈ క్రమంలో రెండు పంచాయతీల ప్రత్యేక అభి వృద్ధి దృష్ట్యా, వీటికి స్వతంత్ర ఎం పీటీసీ ఏర్పాటు అత్యవసరమని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో న్యాయవాది ఎర్ర రమే ష్ మరియు గ్రామ నాయకుడు ఈ రాదు మహేష్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సంతకాలను సేకరించి, జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ కి వినతి పత్రం అందజేశారు. సమస్యను వి వరంగా వినిన కలెక్టర్ దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించి, సానుకూ లంగా పరిశీలిస్తామని హామీ ఇచ్చా రు.గ్రామ ప్రజల ప్రత్యేక అభ్యర్థన గా ఈ ప్రతిపాదనపై తక్షణ చర్యలు తీసుకుని, ఓబులాపూర్ మరియు ఓబులాపూర్ తాండకు ప్రత్యేక ఎం పీటీసీ ఏర్పాటు చేయాలని గ్రామ స్థులు కోరుతున్నారు.

# ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న ను పరామర్శించిన

**- డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ .**

**అక్షర వేదం మహబూబాబాద్ జిల్లా ,మరీపెడ మండల కేంద్రం :-నవంబర్ 24.**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాల్ బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న మరిపెడ మండల ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన,డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ,ఈ సందర్భంగా మాట్లాడుతూ, మీడియా అనేది ప్రజలకి, ప్రభుత్వానికి మధ్య వారధి. జర్నలిస్టుల




ఆరోగ్యం, భద్రత కూడా సమాజానికి చాలా ముఖ్యం. చింత వెంకన్న , త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, విశ్రాంతి తీసుకోవాలని,డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ,తగు సూచనలు తెలిపారు, వారి వెంట, మరిపెడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, మరిపెడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, కాలం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, షేక్ అఫ్జల్,మరిపెడ పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాష్పంగు రవికాంత్, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ నాయక్,ఇండియన్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా మరిపెడ మండలం కోఆర్డినేటర్ - అక్కినపల్లి వెంకట్ సాయి,చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.